ఆదివారం, తెలంగాణ
03 ఆగస్టు 2025

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



# కష్టపడితేనే పదవులు

## ఆర్ జీ పీ ఆర్ ఎస్ నిర్వాహకులు గంటా వినయ్‌నాయుడు




**ఖమ్మం, ఆగస్టు 02(నినాదం):** పార్టీ కోసం ఎవరైతే కష్టపడుతున్నారో వారికి తప్పకుండా పలువులు వస్తాయని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన నిర్వాహకులు గంట వినయ్ నాయుడు అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిలుగారాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ నిర్వాహకులు గంటా వినయ్ నాయుడు మరియు రాష్ట్ర సమన్వయకర్త మహ్మద్ జావేద్ హాజరై సమావేశం అనంతరం పత్రికా పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ...... కష్టపడితే పదవులు తప్పకుండా వస్తాయని అన్నారు. సంస్థాగత నిర్మాణం బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం పని చేస్తుందని అందులో భాగంగా అన్ని స్థాయిల్లో నూతన కార్యవర్గాన్నీ ఏర్పాటు చేస్తున్నామని తెలియ జేశారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టి పి సి సి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటబాబా, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్,మలీదు వేంకటేశ్వరరావు, కమర్తపు మురళీ, పల్లెబోయిన భారతి చంద్రం, మిక్కిలినేని మంజుల నరేంద్ర,కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, పాకాలపతి విజయనిర్మల శేషగిరి, గజ్జల లక్ష్మీ వెంకన్న, రావూరి కరుణ సాయిబాబు,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయికుమార్, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, నరాల నరేష్ , మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు మరియు జిల్లా లోని బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజి జడ్పీటీసీ లు, మాజి యం పి టి సి లు, మాజి కౌన్సిలర్ లు, ప్రస్తుత మాజి కార్పొరేటర్లు, డివిజన్ అద్యక్షులు,అనుబంధ సంఘ మండల అద్యక్షులు , ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన అందించేందుకే పాదయాత్ర

### జనాహిత పాదయాత్రలో మహ్మద్ అలీ షబ్బీర్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 2 (నినాదం) :** ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టడం జరిగిందని ప్రభుత్వ సలహాదారు మమ్మద్ షబ్బీర్ అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన జనహిత పాదయాత్రలో షబ్బీర్ అలీ పాల్గొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ జనహిత పాదయాత్ర" లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం ఆలూరు నుండి ఆర్మూర్ పట్టణం వరకు జరిగిన పాదయాత్రలో మీనాక్షి నటరాజన్,బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ లు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడం లో తెలంగాణ దేశంలోనే ఒక నమూన అన్నారు.4 వేల కి.మీ ,పైగా పాదయాత్ర ద్వారా దేశవ్యాప్తంగా ప్రజల మనసులను అర్థం చేసుకున్న రాహుల్ గాంధీని అనుసరించడం వల్లే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు.పాదయాత్ర ద్వారా ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకోవాలని రాహుల్ గాంధీ పిలుపు మేరకు మీనాక్షి నటరాజన్ , మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్రను ప్రారంభించారని అయన స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పార్టీ చేస్తున్న కార్యక్రమాలు తెలుపుతూ ప్రజాపాలన అందివ్వడానికే ఈ పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు.

## స్థానిక సంస్థల సమరానికి సిద్ధం కండి

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ రావు

### వైరాలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పిలుపు



**వైరా, ఆగస్టు 2 (నినాదం):** రానున్న స్థానిక సంస్థల సమరానికి బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ రావు పిలుపునిచ్చారు. శనివారం వైరాలోని వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు స్వగృహంలో మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి అధ్యక్షతనజరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో టిఆర్ఎస్ వైపే ప్రజలు మొగ్గుచూపుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విరక్తి చెందరని రానున్న స్థానిక సంస్థల్లో టిఆర్ఎస్ కు మెజార్టీ సీట్లు రానున్నాయని గ్రామస్థాయిలో టిఆర్ఎస్ బలంగా ఉందని అన్నారు. అనంతరం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల్లో గాని మున్సిపల్స్ లో గాని టిఆర్ఎస్కు భారీ మెజారిటీ వస్తుందని కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదని ఢిల్లీ పాలనని ప్రజలు దీని గమనిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కట్ట కృష్ణార్జున రావు, సీనియర్ నాయకులు వనమ విశ్వేశ్వర రావు, భూమాత కృష్ణమూర్తి, కాపా మురళీకృష్ణ, మాదినేని ప్రసాద్, లగడపాటి ప్రభాకర్, చక్రవర్తి మోటపోతుల, సురేష్, రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, బత్తుల లింగారావు, ఏదునూరి శ్రీను తదితరు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన వైద్య, విద్య సంచాలకుడు నరేందర్ కుమార్

**వికారాబాద్, ఆగస్టు 2(నినాదం)**

రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డాక్టర్ నరేందర్ కుమార్ శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భం గా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి డి ఎం ఈ లకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం తో అందించి స్వాగతించారు. అనంతరం సంచాలకుడు ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. వైద్యులకు ఆసుపత్రిలో సేవల విస్తరణ కొరకు తగు సూచనలు చేశారు. అనంతరం వికారాబాద్ పట్టణంలోని పాత ఆసుపత్రి లో నిర్వహిస్తున్న మాతా శిశు సంరక్షణ సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలలో జరుగుతున్న మరమ్మతులు, మార్పులను పరిశీలించి తగు సూచనలు చేశారు. మాతా శిశు సంరక్షణ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో వారికి అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. అనంతరం రామయ్య గూడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అందజేస్తున్న సేవలకు సంబంధించి వివరాలు తెలుసుకోవడమే కాకుండా రికార్డులను పరిశీలించారు. ప్రస్తుతం సీజనల్ డిసీస్ అధికంగా నమోదయ్యే అవకాశం ఉంది కాబట్టి వైద్యులందరూ కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలు అందించడమే కాకుండా, క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. లలితాదేవి, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ రామచంద్రయ్య, వివిధ విభాగాల వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టులో జామినీ కోసం సంతకాలు ఫోర్జరీ



**ఖమ్మం, ఆగస్టు 01(నినాదం):** . వివిధ కేసుల కోసం జామిన ల నిమిత్తం మాకు తెలియకుండానే మా సంతకాలను ఫ్రోజరీ చేసి కోర్టులో అందజేశారని తాత రవి, గురవయ్య, బిక్షములు ఆరోపించారు. శుక్రవారం చింతగుర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన సూరగని సురేష్ అనే వ్యక్తి షూరిటిల విషయంలో మధ్య దళారిగా ఉంటూ మాకు తెలియని వ్యక్తులకు జామిన్లు ఇచ్చే విధంగా మమ్మల్ని మబ్బు పెడుతూ ఉన్నాడు. కాగా మేము గ్రామ కార్యదర్శి దగ్గర రెండు పర్యాయాలు జామినీ పత్రాలు తీసుకున్నామని, కానీ వాటి నకిలీ పత్రాలు సృష్టించి గంజాయి కేసులో ఇరుక్కున్న వారి కోసం మా పేరు మీద జామిన్లు ఇచ్చారని అన్నారు. ఈ విధంగా గ్రామంలో చాలామంది మోసపోయారని అన్నారు. ఇది ఇలా ఉండగా విషయం తెలుసుకున్న గ్రామ కార్యదర్శి నకిలీ జామిళ్లపై స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడంతో సురేష్ పై కేసు నమోదు చేశారు.

## షాపూర్‌నగర్ యుపిహెచ్‌సి అభివృద్ధికి ఎమ్మెల్యే తోడ్పాటు

### ప్రాథమిక వైద్య సేవల పునరుద్ధరణకు సహకారం అందిస్తాం

### ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 2 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్‌నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ( యు పి హెచ్ సి) అభివృద్ధికి సంపూర్ణ తోడ్పాటును అందించాలని ఆసుపత్రి వైద్యాధికారి డా. నవనీత ఎం పి హెచ్ డబ్ల్యు ఎఫ్, ఏ ఎన్ ఎం సిబ్బందితో కలిసి కొంపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో మౌలిక వసతుల మరమ్మతులు, ఆధునీకరణ అవసరాలను ఆసుపత్రి వైద్యాధికారి వరించారు. గతంలో పానీం, ఫర్నిచర్, మరుగుదొడ్లు, ఇతర వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే తన స్వంత నిధులతో సహాయపడ్డ విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుతం అవి పాక్షికంగా ధ్వంసమై మరమ్మతులకు అవసరం ఏర్పడిందని ఎమ్మెల్యేకు వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. యు పి హెచ్ సి లో ఏర్పడిన అభివృద్ధి విషయాన్ని సమగ్రంగా పరిశీలించిన ఎమ్మెల్యే ప్రజారోగ్యం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొంటూ, అవసరమైన మౌలిక వసతుల పునరుద్ధరణకు తగిన సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో ఆసుపత్రి సేవలు మరింత మెరుగుపరుచడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## ఆకలితో అలమటిస్తున్న గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు






### ఉడికీ.. ఉడకని అన్నం పెడుతున్నారని ఆవేదన

**దమ్మపేట, ఆగస్టు 2(నినాదం):** మండల పరిధిలోని చీపురుగూడెం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో గత నెల రోజుల నుండి సరైన అన్నం లేక ఆకలితో అలమటిస్తున్నామని విద్యార్థుల శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజు ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారని దింతో కడుపులో నొప్పితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అల్పాహారంలో సరైన మెనూ పాటించకుండా రోజు కిచిడి పెడుతున్నారని, అసలే ఉడికి ఉడకని అన్నం అందులో నీళ్ల చారు ప్రతిరోజు పెడుతున్నారని వాపోతున్నారు. ప్రభుత్వం మెనూ చార్జీలు పెంచినప్పటికీ సదరు కాంట్రాక్టర్ మెనూ పాటించకుండా కుళ్ళిన అరటికాయలను పెడుతున్నారని అన్నారు. హాస్టల్ గదుల్లో ఫ్యాన్లు సరిగా పనిచేయకపోవడంతో దోమలు కుట్టి విష జ్వరాలు వస్తున్నాయని, ఇట్టి విషయాన్ని పాఠశాల సిబ్బందికి తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి మెనూ సక్రమంగా అందించేలా చర్యలు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

## ఆరెకపూడి గాంధీని కలిసిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం సభ్యులు



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అసోసియేషన్ కు ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు శనివారం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులను గాంధీ శాలువతో సత్కరించి, అభినందించారు. నూతనంగా ఎన్నుకోబడిన అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ పాఠశాలలకు ట్రేడ్ లైసెన్స్ సహా ఇతర ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ స్నేహపూర్వకంగా స్పందించి, నూతనంగా నియమితమైన అసోసియేషన్ కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా నా దృష్టికి వచ్చిన మీ ప్రతి సమస్య పరిష్కారానికి నా వంతు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పారిష్కారం అయ్యలే ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షుడు ఏ.ఆర్. పవన్ కుమార్, కార్యదర్శి పి. త్రిమూర్తులు, ఖజాంచి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా స్థాయి అసోసియేషన్ నాయకులు పి. అనిల్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, గాయం భీష్మా రెడ్డి, బరుసు వెంకటేశ్వరరావు, బందా నరేంద్రబాబు, ఎన్.ఎస్. రావు, ఏ.బీ.ఎన్ శ్రీనివాసరావు, శ్రీనివాస్ శంకర, డి. విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## రెగ్యులర్ పద్ధతులలో తరగతులు నిర్వహించాలి

- ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు కల్పించి బోధన సిబ్బందిని ఏర్పాటు చేయాలి
- యుఎస్ఎఫ్ఐ మల్కాజ్గిరి జిల్లా కమిటీ




**కుత్బుల్లాపూర్, ఆగస్టు 2 (నినాదం):** కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో షిఫ్టింగ్ విధానం రద్దు చేసి పూర్తి స్థాయిలో తరగతులు నిర్వహించాలని యు ఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కళాశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యుఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్ మాట్లడుతూ షిఫ్టింగ్ విధానం రద్దుచేసి పూర్తిస్థాయిలో తరగతులు నిర్వహించాలి. ప్రస్తుతం షిఫ్టింగ్ పద్ధతి ద్వారా చాలామంది విద్యార్థులు నష్టపోతున్న పరిస్థితి నెలకొన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం షిఫ్టింగ్ పద్ధతి ద్వారా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఇంటర్ తరగతులు. ఒకటిన్నర నుంచి ఐదు గంటల వరకు డిగ్రీ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ షిఫ్టింగ్ పద్ధతి కాకుండా ఉదయం 9 నుంచి 4:30 వరకు పూర్తిస్థాయిలో తరగతులు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు కల్పించి, తగిన స్థాయిలో బోధన సిబ్బందిని (లెక్చరర్స్) ను కేటాయించాలి. విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో ఇంటర్ డిగ్రీ కళాశాలలో బకాయిపడిన ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ 7200 కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యారంగం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్పొరేట్,ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు లక్షల రూపాయల పెంచుతున్నారని వాటిని ప్రభుత్వం నియంత్రించేందుకు ప్రత్యేక చట్టం చేయాలని యుఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు. లేని పక్షంలో విద్యార్థుల అందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కూకట్పల్లి జూనియర్ ,డిగ్రీ కళాశాలకి సొంత భవనం నిర్మించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి,గణేష్, సాయి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్



**జవహర్ నగర్ ఆగస్టు 2 (నినాదం):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గాజుల రామారం ( కుత్బుల్లాపూర్) పరిధిలో ఈనెల19 నుంచి 22 వరకు జరగనున్న సిపిఐ నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటిపల్లి శంకర్ కోరారు. ఈ మేరకు శనివారం నాడు ఆయన జవహర్ నగర్ లోని దళిత భవన్ లో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం మొట్టమొదట పిలుపునిచ్చిన మొట్టమొదటి పార్టీ సిపిఐ అని దు న్నేవాడికే భూమి కావాలని తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర సిపిఐ పార్టీ కే దక్కుతుందని కార్మికులను దోచుకుంటున్న కార్పొరేట్ల వర్గాలకు వ్యతిరేకంగా సమ్మెలు చేయించి ఎనిమిది గంటల పని దినాన్నిఅమల్లోకి తెచ్చింది కమ్యూనిస్టు పార్టీ నే అని భాషా ప్రయుక్త రాష్ట్రాల అవశ్యకతను గుర్తించి సాధించిన పార్టీ నాలుగో రాష్ట్ర మహాసభకు ఇంటికో మనిషి లా దండు కదిలి రావాలని ఆయన కోరారు. జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రసంగిస్తూ సిపిఐ జాతీయ కార్యదర్శి బి రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు సిపిఐ నాయకులు చాడ వెంకటరెడ్డి పల్లా వెంకటరెడ్డి వివిఎస్ బోసు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్, సిపిఐ రాష్ట్ర నాయకత్వం పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, ఏఐటియుసి మండల అధ్యక్షులు ఏ. ఎల్లయ్య, డిహెచ్పిఎస్ మండల నాయకులు పి. నరసింహ, బీసీ నాయకులు, సిపిఐ నాయకులు, దానేలు, సాంసన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాపార్క్‌లో జరిగే ధర్నాను విజయవంతం చేయండి

### తెలంగాణ జాగృతి జిల్లా మహిళా కన్వీనర్ మేక లలిత యాదవ్





**జవహర్ నగర్ ఆగస్టు 2 (నినాదం ):** తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కొరకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హైదరాబాదులోని ఇందిరా పార్కులో చేపట్టబోయే 72 గంటల నిరాహార దీక్షకు మద్దతుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని యాప్రాల్ లో శనివారం తెలంగాణ జాగృతి నాయకులు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఈగ సంతోష్ ముదిరాజ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కన్వీనర్ మేక లలిత యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈనెల 4, 5 ఆరవ తేదీలో జరిగే 72 గంటల నిరాహార దీక్షలో పాల్గొంటారని, దీక్షకు మద్దతుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని తద్వారా బీసీల ఐక్యత ప్రభుత్వానికి చాటి చెప్పాలని తెలిపారు. రాష్ట్రంలో బీసీలు ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారని బీసీల అభ్యున్నతి కొరకు తెలంగాణ జాగృతి ఎనలేని కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూపీఎఫ్ ఇంచార్జ్ కోలా శ్రీనివాస్, శశిధర్, యుపిఎఫ్ నాయకులు సురేందర్, మల్కాజ్గిరి మహిళా కన్వీనర్ వాసగోని శోభ గౌడ్, రాష్ట్ర నాయకురాలు రజిత, కుసుమ, రమ్య, నవీన్, శివకుమార్, చంద్రశేఖర్, మహిళా కన్వీనర్ సంధ్యారెడ్డి, రమా ముదిరాజ్, మంజుల, వీణ, మాధవి, శ్రీధర్, కుమార్, పద్మ, శ్రీలత, హంస, పార్వతి ,ఆర్తి ,హేమలత, సారథి, రాధిక, సరిత, సరళ గౌడ్, సువర్ణ, రత్న, మహేశ్వరి, అరుణ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


# తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం

మాతృత్వపు మధురిమతో పాటూ శారీరక పరిపుష్టిని అందించే అద్భుత ఆహారం తల్లిపాలు. శిశు జననం నుంచి కనీసం ఆరు నెలల పాటు తప్పకుండా తల్లిపాలు తాగించడంతో బిడ్డ జీవితకాలం సరిపడా ఆరోగ్యం లభిస్తుందని వైద్యులు చెబుతున్నారు. సహజ సిద్ధమైన మొదటి వ్యాక్సిన్‌గా పరిగణింపబడే తల్లిపాలు, శిశువులోని అన్ని అవయవాలతో పాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడడంలోనూ ప్రముఖపాత్ర పోషిస్తాయని పరిశోధనలు తెలుపుతున్నాయి. ఈ మధ్యకాలంలో వివిధ కారణాలతో తల్లులు తమ పిల్లలకు పాలు పట్టించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన వరల్డ్ బ్రెస్ట్ ఫీడింగ్ అలయన్స్ ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్ సంయుక్తంగా ఆగస్టు మొదటి ఏడు రోజుల పాటు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నాయి.

**తల్లిపాల విశిష్టత గురించి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీలు**

**మాతాశిశు సంరక్షణకు కృషి చేస్తున్న ప్రభుత్వం**

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో 4,203 అంగన్వాడి కేంద్రాలు.**



**కోదాడ,ఆగస్టు 2(నినాదం):** 1992లో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని ప్రస్తుతం 120 దేశాలు ఘనంగా నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రపంచానికి తల్లిపాల విలువను తెలియజేయడం, శిక్షణ తరగతులు నిర్వహించడం, పుట్టినబిడ్డకు కనీసం ఆరునెలలు తల్లి పాలిచ్చేలా ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యాలుగా నిర్ణయించారు...

**తల్లిపాల ప్రధానితో తెలియజేసేందుకు రోజుకొక కార్యక్రమం...**

ఈనెల 7వ తేదీ వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తారు. రోజుకో కార్యక్రమాన్ని చేపడతా రు. శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఐసిడిఎస్ ప్రాజెక్టుల ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు ఆశాలకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. గృహ సందర్శన చేశారు. గర్భిణీలు రెండు సంవత్సరాల లోపు పిల్లల పోషణ ఆరోగ్య సలహాలను ఇచ్చారు. సూర్యాపేట జిల్లాలో 1209 అంగన్వాడి కేంద్రాలు, నల్లగొండ జిల్లాలో 2,093 అంగన్వాడి కేంద్రాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 901 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఆయా కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించి అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నారు. తల్లిపాల వారోత్సవాల లో భాగంగా ఆగస్టు 1 నుండి 7వ తారీకు వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తారు. మొదటగా మండల, సెక్టర్ అంగన్వాడి కేంద్రాల పరిధిలో అవగాహన కల్పిస్తారు.ఆగస్టు 4న అన్నప్రాసన, ఆహారము రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించడంపై అవగాహన కల్పిస్తారు. 5న 6 నుంచి 24 నెలల పిల్లల తల్లులకు తల్లిపాల పద్ధతులు పోషణ లోపాలున్న పిల్లలకు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగు నిర్వహిస్తారు. 7 న స్వయం సహాయక సంఘాల బృందాల మహిళలతో సమావేశాలు నిర్వహిస్తారు. రోజుకో కార్యక్రమాన్ని చేపట్టి వారోత్సవాలలో తల్లిపాల ప్రాధాన్యతను తెలియజేయనున్నారు.

**ఎన్నో ప్రయోజనాలు మరెన్నో పోషకాలు..**

తల్లిపాలు సేవించడంతో ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. పోషకాలు ఉంటాయి. శిశువుకు వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తాయి. కామెర్ల వ్యాధి నుంచి రక్షిస్తాయి. పిల్లల జీర్ణాశయాన్ని శుభ్రపరుస్తాయి. తల్లి రొమ్ములో మిలియన్ల సంఖ్యలో పాల ఉత్పత్తి గ్రంధులు ఉంటాయి. బిడ్డ ఎంత ఎక్కువగా పాలు తాగగలిగితే అన్ని ఉత్పత్తి అవుతాయి. శిశు మరణాలు తగ్గుతాయి. ఔషధాలు సీసాలు పాలపీకలు వంటివి కొనే అవసరం లేకుండా కుటుంబం పై ఆర్థిక భారం తగ్గుతుంది. పిల్లల అభివృద్ధికి తోడ్పడుతుంది. వారోత్సవాలు ప్రారంభం రోజున సర్ఫ్, మెప్మా సిబ్బందితో అంగన్వాడి ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. తల్లిపాలు బిడ్డలకు అందించాల్సిన ఆవశ్యకత గర్భిణీలు పాటించాల్సిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారము తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. తల్లిపాలలో మాంసకృత్తులు, విటమిన్ ఏ పుష్కలంగా ఉంటాయి. బిడ్డ జన్మించిన దగ్గర నుండి ఆరు నెలల పాటు రోజు ఎనిమిది నుంచి పది సార్లు తల్లిపాలు ఇవ్వాలని వారు తెలియజేశారు. తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని కూడా అందించాలన్నారు. గర్భిణీలు కూడా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. పోషక విలువలు ఉన్న పాలు చేపలు గుడ్లు తాజా కూరగాయలు పండ్లు మొలకెత్తిన విత్తనాలు తగిన మోతాదులో తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో ర్యాలీలు కూడా చేపట్టి ప్రజలను చైతన్య పరిచేలా చర్యలు తీసుకుంటున్నారు. రానున్న ఆరు రోజులపాటు పెద్ద ఎత్తున కార్యక్రమాలను నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి బిడ్డల ఎదుగుదలకు తోడ్పడేలా చర్యలు తీసుకోనున్నారు.

# విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం పాదయాత్ర

**నిధులు, కార్పొరేషన్, రుణాల మంజూరుకు డిమాండ్**

**ఈ నెల 12న జేఏసీ ఆధ్వర్యంలో 'మహా పాదయాత్ర**





**జవహర్ నగర్ ఆగస్టు 2 (నినాదం)** :తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన అమరులు, మహనీయుల ఆశయాలను సజీవంగా ఉంచాలని కోరుతూ విశ్వకర్మ జేఏసీ ఈ నెల 12న ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తా నుండి హైదరాబాద్‌లోని అమరవీరుల స్థూపం వరకు మహా పాదయాత్ర నిర్వహించనున్నట్లు జేఏసీ చైర్మన్ పాండురంగ చారి వెల్లడించారు. నాగర్‌కర్నూల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పాదయాత్ర ద్వారా విశ్వకర్మల ఆకాంక్షలను, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడమే తమ లక్ష్యమని తెలిపారు.

**ప్రధాన డిమాండ్లు**

మహనీయుల విగ్రహాల ఏర్పాటు: తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని శాసనసభ ఆవరణలో ఏర్పాటు చేయాలని, అలాగే, తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహాన్ని హుస్సేన్ సాగర్ ఒడ్డున ఉన్న ట్యాంక్ బండ్‌పై ప్రతిష్టించాలని జేఏసీ డిమాండ్ చేస్తోంది. తెలంగాణ రాష్ట్ర సాధనలో వీరి త్యాగాలు, సేవలు ఎప్పటికీ గుర్తుండిపోవాలని, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన అన్నారు. విశ్వబ్రాహ్మణ సహకార సొసైటీ

**కార్పొరేషన్‌కు నిధులు:** విశ్వబ్రాహ్మణుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం విశ్వబ్రాహ్మణ సహకార సొసైటీ కార్పొరేషన్‌లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని జేఏసీ కోరింది. తద్వారా నిరుపేద విశ్వబ్రాహ్మణులకు ఆర్థిక సహాయం అందించి, వారు స్వయం ఉపాధి పొందేందుకు వీలు కలుగుతుందని తెలిపారు.

**పాలకమండలి ఏర్పాటు:** జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయిం చడంతో పాటు, కార్పొరేషన్‌కు పాలకమండలిని కూడా ఏర్పాటు చేయాలని పాండురంగ చారి డిమాండ్ చేశారు. పాలకమండలి లేకపోతే కార్పొరేషన్ లక్ష్యాలు నెరవేరవని, తమ సమస్యలను పరిష్కరించేందుకు, అభివృద్ధి పథకాలను రూపొందిం చేందుకు ఒక స్వతంత్రమైన వ్యవస్థ ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.ఆత్మగౌరవ భవన నిర్మాణం: విశ్వబ్రాహ్మణుల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా, వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా ఒక భవనాన్ని నిర్మించాలని, దీని కోసం ప్రభుత్వం రూ. 10 కోట్లు కేటాయించి, తక్షణమే నిర్మాణం చేపట్టాలని కోరారు.

**రుణాల మంజూరు:** విశ్వకర్మలకు ఎలాంటి షరతులు లేకుండా రూ. 1 కోటి వరకు రుణాలు ఇవ్వాలని జేఏసీ డిమాండ్ చేస్తోంది. తక్కువ వడ్డీతో, సులభమైన పద్ధతిలో రుణాలు అందిస్తే, చాలామంది యువకులు కొత్త వ్యాపారాలు ప్రారంభించి, ఆర్థికంగా స్థిరపడతారని పాండురంగ చారి పేర్కొన్నారు.

**పాదయాత్ర లక్ష్యం:**

ఈ మహా పాదయాత్ర కేవలం ఒక ప్రదర్శన కాదని, ఇది తమ హక్కుల కోసం చేసే పోరాటమని పాండురంగ చారి అన్నారు. శ్రీకాంతా చారి విగ్రహం ఎల్బీనగర్ చౌరస్తా నుండి ప్రారంభమయ్యే ఈ యాత్రలో జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని, తమ ఐక్యతను చాటిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ యాత్రను విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వం తమ డిమాండ్లను గమనించి, తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అరవింద్ చారి, రవికుమార్ చారి, మోహనా చారి, అజయ్ కుమార్ చారి, ఓం ప్రకాష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల దవఖానాతో నిరుపేదల ఆరోగ్యానికి భరోసా

**మెరుగైన వసతుల కల్పనకు మరిన్ని నిధులు మంజూరు**

**పట్టణ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలి**





**కోదాడ,ఆగస్టు 2(నినాదం):** కోదాడ నియోజకవర్గంలో పాటు పరిసర ప్రాంతాలలోని నిరుపేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకు వంద పడకల దవకానాను మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని కోదాడ ఎమ్మెల్యే ఎన్ పద్మావతి స్పష్టం చేశారు... శనివారం ప్రభుత్వ దవఖాన ఆవరణలో 315 కె.వి సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్ఫారమును ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి 30 పడకల దవకానాను మంజూరు చేశారని.. అయితే పెరుగుతున్న జనాభాకు కార్పొరేట్ స్థాయిలోవైద్య సేవలు అందించేందుకు 100 పడకల దవఖానగా అప్గ్రేడ్ చేసి నిర్మాణ పనులు వేగవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు .. ప్రాధాన్యత క్రమంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు అనంతరం దవఖాన ఆవరణలోని ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ముత్యాలమ్మ పండుగను కన్నుల పండువ గాజరుపుకోవాలని.. పట్టణ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని వేడుకున్నారు

**వారం రోజుల్లోగా మరో ప్రసూతి వైద్యురాలి బర్తీ....**

**ఎస్ వెంకటేశ్వర్లు..డి సి హెచ్ ఎస్..**

కోదాడ ప్రభుత్వ దవాఖానాలో నిరుపేద కుటుంబాల ప్రసూతి వైద్య సేవలు అందించేందుకు వారంలోగా మరో ప్రసూతి వైద్యురాలని భర్తీ చేస్తామని బీసీ హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు... దవఖాన ఆవరణలో ఎమ్మెల్యే పద్మావతి తో కలిసి ఆయన విద్యుత్ ట్రాన్స్ఫార్మ్ ను ప్రారంభించి మాట్లాడారు.. ఇందుకు నోటిఫికేషన్ ను విడుదల చేస్తామన్నారు.... విద్యుత్ ట్రాన్స్ఫారంను ఏర్పాటు చేసినందున త్వరలో మూడుకోట్ల 66 లక్షల విలువ కలిగిన సిటీ స్కానింగ్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు.. ఇప్పటికే ఇక్కడ డయాలసిస్ సెంటర్ సజావుగా నడుస్తుందని.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈ కేంద్రం ప్రథమ స్థానంలో ఉందన్నారు..


**కోదాడ ప్రభుత్వ దవాఖానాకు కాయకల్ప అవార్డు...**

**డాక్టర్ దశరథ.. సూపరింటెండెంట్**

కోదాడ ప్రభుత్వ దౌఖానాలో మౌలిక వసతులతోపాటు మెరుగైన సేవలు అందించినందుకు నిర్వహణ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కాయకల్ప అవార్డు ..తోపాటు లక్ష రూపాయల నగదు బహుమతి లభించిందని దవఖాన సూపరిండెంట్ డాక్టర్ దశద పేర్కొన్నారు.... జాతీయ రాబిస్ కంట్రోల్ ప్రోగ్రాం లో భాగంగా ప్యాగంగా త్వరలో 24 సేవలు అందించేందుకు ఒక వైద్యుడు ముగ్గురు స్టాఫ్ నర్సులు విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇది తొలి సెంటర్ కాబోతుందన్నారు దీంతోపాటు పుట్టుకతో తక్కువ బరువు ఉన్న పిల్లల సంరక్షణకు నియోనేటల్ రిహాబిటేషన్ సెంటర్ కూడా మంజూర అయిందన్నారు... ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ విద్యుత్ ఏడి వెంకన్న టౌన్ ఏ ఈ నరసింహ నాయక్ లైన్మెన్ సందీప్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కే ఎల్ ఎన్ ప్రసాద్ కమిషనర్ రమాదేవి అభిరామ్ వైష్ణవి నాయకులు సామినేని ప్రమీల కందుల కోటేశ్వరరావు ఈదుల కృష్ణయ్య శ్రీనివాసరావు డాక్టర్ బ్రహ్మం ముస్తఫా

# తాను మరణిస్తూ... ఆరుగురికి పునర్జన్మ

**అవయవ దానంపై అవగాహన, సంస్మరణ సభ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** అనారోగ్యంతో మరణించి మరో ఆరుగురికి పునర్జన్మ ప్రసాదించాడో వ్యక్తి...అవయవాలు దానం చేసి ఆరుగురి జీవితాలకు వెలుగులు నింపిన అరుదైన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం ఆకినపల్లి గ్రామానికి చెందిన బండి కిరణ్ గత నెల 27న బీపీ పెరిగి కింద పడి తలకు గాయమై హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా బ్రెయిన్ డెడ్ అయింది. ఈ క్రమంలో కొడుకును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులు సుదర్శన్ గౌడ్ జీవన్ దాన్ ప్రభుత్వ సంస్థ వైద్యులు, సిబ్బంది, కౌన్సిలింగ్ చేసి, అభాగ్యుల రక్షణ నిమిత్తం అవయవ దానం చేయమని కోరగా మృతుని కాలేయం, రెండు కిడ్నీలు, ఊపిరితిత్తులు దానం చేశారు, దీంతో ఆ అవయవాలతో మరో ఆరుగురికి పునర్జన్మ లభించింది. కాగా శుక్రవారం జరిగిన దశ దిన కార్యక్రమం సందర్భంగా తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియే షన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించి, ఆరుగురు అభాగ్యులకు ప్రాణం పోసిన మృతుడి ఆత్మశాంతికై అందరూ మౌనం పాటించి, శ్రద్ధాంజలి నివాళులు అర్పించి, జోహార్లు అర్పించారు. అవయవ దాన త్యాగం చేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపుతూ శాలువాతో సత్కరించి, అవయవ దాన అభినందన పత్రం అందజేశారు. ఈ సభలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పెల్లి ఉపేందర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు మునగాల పద్మ,వరంగల్ జిల్లా అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, హన్మకొండ జిల్లా అద్యక్షులు పరికిపండ్ల వేణు , రాష్ట్ర ఉపాధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి చంద్ర మౌళి పాల్గొన్నారు.



# సామాజిక సేవ అభినందనీయం

**కుమారుడు పుట్టినరోజున విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ.**

**ఎంఈఓ లక్ష్మణ్ చేతుల మీదుగా, నోట్ బుక్స్ ఐడి కార్డ్, బెల్టు అందజేత.**

**ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనియడం ప్రతి ఒక్కరు బాధ్యత : రిపోర్టర్ నరేందర్**

**చేవెళ్ల ఆగస్టు 2( నినాదం):** సామాజిక సేవలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యార్థులకు విద్య సామగ్రిని అందించడం అభినందనీయమని ఎంఈఓ లక్ష్మణ్ అన్నారు.శుక్రవారం చేవెళ్ల డివిజన్ (నినాదం) రిపోర్టర్ నరేందర్ కుమారుడు అయాన్ సిద్ధార్థ్ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధి నాగర్ గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులకు పైగా నోటు బుక్స్, పెన్నులు, ఐడి కార్డు, ప్రభుత్వ పాఠశాల లోగో బెల్టులు ఎంఈఓ లక్ష్మణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనల విధానంలో భాగంగా పే బ్యాక్ సొసైటీ అనే నినాదంతో ముందుకు సాగుతూ విద్యార్థుల విద్యకై ఈ కార్యక్రమం చేశామన్నారు. తమ కుమారుడు అయాన్ సిద్ధార్థ్ ను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించానని, తోటి విద్యార్థుల మధ్య పుట్టినరోజు జరపడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. అనంతరం ఎంఈఓ లక్ష్మణ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టినందుకు నరేందర్ ను అభినందించారు. అంతరం వారిని శాలువతో సత్కరించి అభినందలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోకాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ, ఉపాధ్యాయురాలు కవితనాగర్ గూడ మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, విలేజ్ సెక్రటరీ అజీమ్ వెంకటేష్, ముక్తార్ విటల్ గౌడ్ మహమ్మద్ ఆబేద్ సలీం మనీషా, తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ దారులను మోసం చేస్తున్న సీఎం

**పెంచిన పింఛన్ ఇస్తలేరని మహా గర్జన**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**

**చేవెళ్లలో పింఛన్ దారుల సన్నాహక సదస్సులో పాల్గొన్న మందకృష్ణ మాదిగ**






**చేవెళ్ల ఆగస్టు 02(నినాదం):** 20 నెలలుగా ప్రభుత్వం పింఛన్ దారులను మోసం చేస్తుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఆగస్టు 13న ప్రభుత్వం పెంచిన పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ మహాగర్జన కార్యక్రమాన్ని జరుపుతున్నామని అందులో భాగంగా చేవెళ్ల , రాజేంద్రనగర్ నియోజకవర్గాల వికలాంగుల చేయూత పింఛన్ దారుల మహా గర్జన సన్నాహక సదస్సును చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా వికలాంగులకు 6000 పింఛన్, వృద్ధులకు 4000 పింఛన్ ఇస్తామని మాట తప్పారని ప్రభుత్వంపై మండిపడ్డారు. 20 నెలలైనా ప్రభుత్వం పెంచిన పింఛన్లను ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పెంచిన పింఛన్లు ఇవ్వకపోవడంతో ప్రతి పింఛన్దారులు 40 వేలు ఇప్పటివరకు నష్టపోయారని అన్నారు. పెంచిన పింఛన్లు ప్రభుత్వం ఇవ్వడం లేదని ప్రతిపక్షం అడగడం లేదని అన్నారు. పెంచిన పింఛన్ ఇవ్వకపోవడం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులను వృద్ధులను చేయూత పింఛన్ దారులను మోసం చేయడమేనని అన్నారు. ఇప్పటివరకు కొత్తగా పింఛన్దారులు 5 లక్షలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకి ఎమ్మార్పీఎస్ వికలాంగుల పక్షాన పింఛన్లు పెంచాలని అడగగా వృద్ధులకు వితంతువులకు 4 వేలు వికలాంగులకు 6000 పెంచిన పింఛన్లు ఇస్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 20 వేల కోట్లు రైతు రుణమాఫీకి కేటాయించారని అది ముమ్మాటికి పింఛన్దారుల సంబంధించిన డబ్బులు అని అన్నారు. 20వేల కోట్లు భూములు ఉన్నవారికి దోచి పెట్టారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ భూస్వాముల కుటుంబాలలో పుట్టిన వారని నేను మాత్రం పేదింటి కుటుంబంలో పుట్టిన వాడిగా పింఛన్ల కోసం అనేక ఉద్యమాలు చేశానని అన్నారు. పింఛన్ ఆధారిత కుటుంబాలు రాష్ట్రంలో చాలానే ఉన్నాయని వారిని ఆదుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలుగా వికలాంగుల కోసం 12 సంవత్సరాలు వృద్ధులు వితంతుల కోసం గుండె ఆపరేషన్ల కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేశామని అన్నారు. వృద్ధుల కోసం వికలాంగుల కోసం వారికి పెంచిన పింఛన్ ఇవ్వాలని వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తానన్నారు. తల్లిదండ్రులను పట్టించుకోని వారికోసం నేను పెద్ద కొడుకుగా మారి వారికి పింఛన్ కోసం పోరాటం చేశానని గుర్తు చేశారు. వృద్ధులు వితంతువులు వికలాంగులు కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులు బోదకాలు వ్యాధిగ్రస్తులు చేయూత పింఛన్దారుల ఓట్లేస్తే మీరు సీఎంలు మంత్రులు ఎమ్మెల్యేలు అయ్యి మీ జీతాలు పెంచుకున్నారు కానీ పెంచిన పింఛన్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రభుత్వాలను పాలకులను ఆనాడే ప్రశ్నించానన్నారు. రాష్ట్రంలో పెరిగిన పింఛన్లు ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమేనని అన్నారు. ఆగస్టు 13 న హైదరాబాద్ మహానగరంలో కాంగ్రెస్ పార్టీ పెరిగిన పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మహా గర్జన నిర్వహిస్తున్నామని ఈ మహా గర్జన విజయవంతంకై ప్రతి జిల్లాలో సన్నాహక సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. పెంచిన పింఛన్లు ఇవ్వకపోతే రాజీనామా చేసి ఇంటికి వెళ్ళని సీఎంకు సూచించారు. మహాగర్జన విజయవంతంకై ప్రతి గ్రామం నుంచి వృద్ధులు వితంతువులు వికలాంగులు బీడీ కార్మికులు హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు బోదకాలు వ్యాధిగ్రస్తులు నరాల బలహీనత వ్యాధిగ్రస్తులు అందరూ లక్షలాదిగా తరలివచ్చి మహా గర్జనని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అసందర్భ ఆరోపణలకు ఖండిస్తున్నాం

**దివ్యాంగుల కాలనీ ముస్లిం ఈద్గా కమిటీ అధ్యక్షుడు యూసఫ్ ఖాద్రి**

**జవహర్ నగర్ ఆగస్టు 2(నినాదం) :** జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో దివ్యాంగుల కాలనీ ముస్లిం ఈద్గా కమిటీ నుంచి యూసఫ్ ఖాద్రీ తొలగిస్తున్నామని ఈద్గా కు సంభందం కానీ కమిటీ సభ్యులు ప్రకటించడం ఏంటి అని దివ్యాంగుల కాలనీ ఈద్గా అధ్యకుడు యూసఫ్ ఖాద్రి అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శుక్రవారం జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ పురాణ నయా ముస్లిం కారేమియా పురాణం ఈద్గా ఇంచార్జ్ అహ్మద్ పూర్తిగా అబద్ధాలు మాట్లాడాలని కార్పొరేషన్ పరిధి లో వివిధ ఈద్గాల కమిటీలు ఉన్నాయి వివ్యాంగుల కాలనీ ముస్లిం ఈద్గాను 2010 సంవత్సరం నుండి దాతల సహకారం తో అభివృద్ధి చేస్తూ ప్రస్తుతం వరకు కమిటీ అధ్యక్షుడుగా నేను కొనసాగుతున్నా ఎలాంటి సంభందం లేని వ్యక్తులు కావాలనే ఉద్దేశ పూర్వకంగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆయన తెలిపారు. దివ్యాంగుల కాలనీ ముస్లిం కమిటీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నానని కొంతమంది కావాలనే మన మధ్య విభేదాలు సృష్టించేందుకు ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారు వాటిని ముస్లింలు ఎవ్వరు నమ్మవద్దన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాల అనుమతి వసతుల కోసం కమిటీ సహకారంతో నేను 15 సంవత్సరాలుగా పని చేస్తున్నాను ముస్లిం కమిటీ పేరుతో వచ్చిన ప్రకటనను పూర్తిగా ఖండిస్తున్నాను, అని యూసఫ్ ఖాద్రి అన్నారు .ఈ కార్యక్రమంలో అక్తర్ షరీఫ్, మహమ్మద్ ఖాద్రి, రియాజ్ ఖాన్, పరాస్ ,ఫయాజ్ ఖాన్, సాలం పా, ఫిరోజ్ హమ్మద్, షైక్ ముక్తాద్ మహ్మద్ ,మోసిస్ మహ్మద్, ఇబ్రహీం ఖాన్, మాఫ్మద్ మోసిస్, అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.



